## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - రణస్థలం, ఎచ్చెర్ల

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. ఎచ్చెర్ల, రణస్థలం, మురపాకలోని కెజిబివిలను మంగళవారం సందర్శించి, నిర్వహణపై ఆరా తీశారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, వంటగదిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలడానికి ప్రధాన కారణం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడమేనన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని, కెజిబివి నిర్వాహకులు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం వారికి చట్టాలపై అవగాహన కల్పించారు.

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

# కొత్తగా యూత్ ప్యాకేజీ ఇవ్వలేం

- కొవ్వాడలో ఇస్తే రాష్ట్రమంతటా ఇవ్వాల్సి ఉంటుంది
- వైసిపి ప్రభుత్వం ఆలయాలనూ భ్రష్టు పట్టించింది
- ఇసుక విషయంలో చెడ్డ పేరు తీసుకురావద్దు
- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

కొవ్వాడలో యూత్ ప్యాకేజీ ఇవ్వలేమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. పలు ప్రభుత్వ శాఖల పనితీరుపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొవ్వాడ నిర్వాసితులను తరలించే సమయానికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు పరిహారం ఇవ్వాలని అడుగుతున్నారంటూ ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకొచ్చిన సందర్భంలో ఆయన పైవిధంగా బదులిచ్చారు. కొవ్వాడలో ఇస్తే రాష్ట్రమంతటా ఇవ్వాల్సి వస్తుందని చెప్పారు. కొవ్వాడలో భూములకు పరిహారం, కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చిన తర్వాత కూడా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దీనిపై ఎమ్మెల్యే ఈశ్వరరావు పలు కారణాలతో పరిహారం అందుకోలేని కుటుంబాలు, ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలను మంత్రి అచ్చెన్నాయుడుకు వివరించగా వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. కొవ్వాడకు సంబంధించి అన్నీ క్లియర్ చేసి సిద్ధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం కొవ్వాడ నిర్మిస్తే దానికి, లేకుంటే ఇతర అవసరాలకు వినియోగించవచ్చని సూచించారు. కొవ్వాడ అణువిద్యుత్కేంద్రం కోసం వచ్చిన నిధులు దుర్వినియోగమైనట్లు తెలిసిందని, వాటి వివరాలు తనకు అందజేయాలని ఆదేశించారు. అరసవల్లి ఆలయంలో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అరసవల్లిపై డైలీ సీరియల్‌ను తలపించేలా పత్రికల్లో వార్తలు వస్తున్నాయన్నారు. ఆదిత్యాలయంలో 48 మందిని ఏ ఆర్డర్లు లేకుండా నియమించి రాజకీయ పునరావాసంగా మార్చేశారని మండిపడ్డారు. వారిని వెంటనే తొలగించాలని, లేకుంటే మీపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆలయంలో పురోహితులు, అధికారులకు సరిగా పొసగడం లేదని, ఇద్దరూ సమన్వయంలో పనిచేస్తేనే పాలన గాడిలో పడుతుందని చెప్పారు. అరసవల్లికి సందర్శకులు, ఆదాయం పెరుగుతున్న నేపథ్యంలో అక్కడ సౌకర్యాలు పెంచడంతో పాటు ఆలయ ప్రతిష్టను కాపాడాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. అరసవల్లి అభివృద్ధికి గతంలో ఒక మాస్టర్‌ప్లాన్ రూపొందించామని, దాని ఆధారంగా అభివృద్ధి చేయాల్సిన అవసరముందని చెప్పారు. అరసవల్లి దుకాణాలకు నిబంధనల ప్రకారం వేలంపాటలు నిర్వహించాలని ఆదేశించారు.

శ్రీకాకుళం, గార మండలాల నుంచి ప్రతిరోజూ ఇసుక అక్రమ రవాణా సాగుతోందని నాలుగైదు లారీలు సీజ్ చేయాలని, ఎవరు అడుగుతారో చూస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణాలో మంత్రి, ఎమ్మెల్యే వెనుక ఉన్నారంటూ చెడ్డ పేరు తమకు తీసుకురావద్దన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ అధికారులు లారీలను విడిచిపెట్టి నాటుబళ్లపై ప్రతాపం చూపుతున్నారని చెప్పారు. జిల్లా కేంద్రం చుట్టూ 36 కిలోమీటర్ల పొడవునా 200 అడుగుల వెడల్పుతో 18 గ్రామాలను కలుపుతూ ఓఆర్ఆర్ నిర్మాణం చేపడతామని, ఇందుకోసం 542 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తీసుకుని ప్రజాభిప్రాయ సేకరణ చేసి ముందుకు వెళ్లాలని సూచించారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌కు ప్రస్తుత ఉన్న కార్యాలయ భవనం స్థానంలో కమర్షియల్ కాంప్లెక్స్‌తో కూడిన నూతన కార్యాలయాన్ని నిర్మించాలని చెప్పారు. శ్రీకాకుళం నగరంలో నీరు నిలిచిపోకుండా వెంటనే 7.5 కిలోమీటర్ల మేర మిర్తిబట్టి, సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులకు నిధులు అందుబాటులో ఉన్నాయని, పనులు వెంటనే మొదలుపెట్టాలని ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలో అస్తవ్యస్తంగా వాహనాల పార్కింగ్, తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉందని, దీన్ని సరిదిద్దాలని ఎస్‌పి ప్రేమకాజల్‌ను ఆదేశించారు. సమీక్షలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, ఆర్‌డిఒ సిహెచ్ రంగయ్య, మున్సిపల్ ఇఇ సుగుణాకరరావు, అరసవల్లి డిప్యూటీ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్, కొవ్వాడ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీనారాయణ, గనులు భూగర్భశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు

**శ్రీకాకుళం అర్బన్ :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సెప్టెంబరు 30 నుంచి ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కావాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వచ్చే ఏడాది మార్చితో పదవీ కాలం ముగుస్తుండడంతో, కొత్తగా ఉపాధ్యాయ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు సెప్టెంబరు 30వ తేదీన నోటీసు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు 30 నాటికి తుది ఓటర్ల జాబితా రూపొందించాలని స్పష్టం చేశారు. 2025 సాధారణ ఓటర్ల నమోదు, జాబితా రూపకల్పన చేయాలన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లాలో ఓటర్ల నమోదు తాజా పరిస్థితిని వివరించారు. అనంతరం కలెక్టర్ ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలతో ఆయన మాట్లాడుతూ ఈనెల 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు బిఎల్‌ఒలు హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని, అక్టోబర్ 29 నాటికి ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించి, డిసెంబర్ 24వ తేదీ లోపు అభ్యంతరాలను పరిష్కరించాలన్నారు. ఈ ప్రక్రియను పూర్తి చేసి తుది ఓటర్ల జాబితాను రూపొందించాలని ఆదేశించారు. స్పష్టమైన ఫొటోలు, చిరునామా ఓటరు జాబితాలో కనిపించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్‌ఒ అప్పారావు, ఆర్‌డిఒలు సిహెచ్.రంగయ్య, భరత్‌నాయక్, సుదర్శన్‌దొర, ఆర్‌ఒలు లక్ష్మణమూర్తి, రామ్మోహన్, అప్పారావు, జెడ్‌పి సిఇఒ వెంకటేశ్వరరావు, సి-సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అరసవల్లి హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ హుండీలను ఈనెల 14వ తేదీన లెక్కించనున్నట్లు అరసవల్లి ఆలయ ఉప కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది, అనువంశిక ధర్మకర్త, పాలకమండలి సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దల సమక్షంలో హుండీలను తెరవనున్నట్లు పేర్కొన్నారు.

# అమ్మో.. జ్వరాలు!

- పల్లెలతో పాటు పట్టణాల్లోనూ విజృంభణ
- జిల్లాలో పలుచోట్ల అతిసార కేసులు
- గ్రామాల్లో తీవ్ర అపారిశుధ్య పరిస్థితులు
- కలుషిత నీరూ మరో కారణం

**వర్షాలు, వాతావరణ మార్పుల ప్రభావంతో జనం రోగాల బారిన పడుతున్నారు. జలుబు, దగ్గు, జ్వరం తదితర లక్షణాలతో ఆస్పత్రులకు వస్తున్న వారి సంఖ్య క్రమేణా పెరుగుతోంది. బూర్జ మండలం కొరగాంలో ప్రతి ఇంటిలోనూ విష జ్వరాలతో మంచాన పడుతున్న వారే కనిపిస్తున్నారు. విష జ్వరాలతో పాటు మలేరియా, డెంగీ చుట్టుముడుతున్నాయి. జిల్లాలో అతిసార నియంత్రణలోకి వచ్చినట్టే వచ్చి ఈనెలలో మళ్లీ అధిక సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. జి.సిగడాం మండలం మెట్టవలసలో పలువురు ఆసుపత్రుల పాలయ్యారు. రోగాల బారిన పడుతున్న వారితో ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. ఇదే అదనుగా ప్రయివేట్ ఆస్పత్రులు భారీ మొత్తంలో ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్నాయి. పంచాయతీలకు ప్రభుత్వం పైసా డబ్బులు కూడా విదిలించకపోవడంతో పారిశుధ్య పనులు సక్రమంగా జరగక వ్యాధుల ప్రబలడానికి దారితీస్తోంది.**

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, బూర్జ

జిల్లాలో మలేరియా, డెంగీ బారిన పడిన వారి సంఖ్య అధికంగానే ఉంది. వైద్యారోగ్యశాఖ లెక్కల ప్రకారం కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు కనిపిస్తున్నా, అనధికారికంగా వీటి బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యం పొందుతున్న వ్యాధిగ్రస్తుల వివరాలు మాత్రమే అందుబాటులో ఉండడంతో సంఖ్యాపరంగా చాలా తక్కువ మంది పీడితులు ఉన్నట్లు కనిపిస్తోంది. మలేరియా, డెంగీ బారిన పడి ప్రయివేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్న వారి లెక్కలు మాత్రం నమోదు కావడం లేదు.

బూర్జ : కొరగాంలో బావి వద్ద అపారిశుధ్య పరిస్థితులు

జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఈనెల 11వ తేదీ వరకు మొత్తం 29 మలేరియా కేసులు నమోదైనట్లు వైద్యారోగ్యశాఖ అధికారులు చెప్తున్నారు. గతేడాది ఇదే కాలానికి ఏడు కేసులు మాత్రమే నమోదయ్యాయి. జిల్లాలో మలేరియా కేసులూ అధికంగానే ఉన్నాయి. ప్రస్తుతం గిరిజన ప్రాంతాల్లో మలేరియా జ్వర పీడితులు ఎక్కువగా కనిపిస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం 24 కేసులు నమోదయ్యాయి. ఇక డెంగీకి సంబంధించి పది కేసులు నమోదయ్యాయి. గతేడాదితో పోలిస్తే మూడు కేసులు తగ్గాయి.

### అపారిశుధ్య పరిస్థితులూ కారణమే

గ్రామాల్లో తీవ్ర అపారిశుధ్య పరిస్థితులు నెలకొన్నాయి. పల్లెల్లో ఎక్కడ చూసినా కాలువల నుంచి మురుగు ప్రవహిస్తోంది. నివాస పరిసర ప్రాంతాల్లోనే చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. బావులు, బోర్ల వద్ద దుర్గంధం, మురుగునీరు నిల్వ ఉంటోంది. పంచాయతీ ఖాతాల్లో డబ్బులు లేకపోవడంతో పారిశుధ్య పనులపై పెద్దగా దృష్టిసారించడం లేదు. మరోవైపు వైద్యారోగ్యశాఖ పంచాయతీ అధికారులు బావుల్లో క్లోరినేషన్ చేయడం లేదు. దోమల మందులను పిచికారీ చేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. వసతిగృహాల్లోనూ పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయి. నీటిని కాచి వడపోసి తాగాలని వైద్యారోగ్యశాఖ అధికారులు చెప్తున్నా వసతిగృహాలకు ఆ సౌకర్యం లేదు. కనీసం రక్షిత మంచినీటినీ అందించే పని సంక్షేమశాఖ అధికారులు చేయలేకపోతున్నారు. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో అతిసార మరింత విజృంభించే అవకాశాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం కూడా పారిశుధ్య నిర్వహణ, బ్లీచింగ్ కొనుగోలు నిర్వహణకు పంచాయతీలకు నిధులు విడుదల చేయాల్సిన అవసరముంది.

### డెంగీ పేరుతో దోపిడీ

జిల్లాలో మూడు నెలలుగా డెంగీ కేసులు క్రమేణా పెరుగుతున్నాయి. ప్రభుత్వాస్పత్రుల్లో నమోదైన లెక్కలు సింగిల్ డిజిట్‌లో ఉంటున్నా, ప్రయివేట్ ఆసుపత్రుల్లో చేరుతున్న వారు వందల్లోనే ఉన్నారు. డెంగీ లక్షణాలు ఉన్నా, లేకున్నా ఆ పేరుతోనే చికిత్స చేస్తూ రోగుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, టెక్కలిలోని జిల్లా కేంద్రాస్పత్రిలోనే డెంగీకి సంబంధించి ఎలీసా పరీక్షలు నిర్వహించాలని పక్కాగా ఆదేశాలున్నా ప్రయివేట్ ఆస్పత్రులు, లేబొరేటరీల్లో అనధికారికంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. జ్వరాలతో వస్తున్న వారికి కిట్ టెస్టులు నిర్వహించి డెంగీ సోకినట్లుగా బాధిత కుటుంబాలకు చెప్తున్నారు.

### మళ్లీ విజృంభించిన అతిసార

జిల్లాలో అతిసార వ్యాధి విజృంభిస్తోంది. ఇటీవల జి.సిగడాం మండలం మెట్టవలసలో 60 మంది దీని బారిన పడ్డారు. వారిలో ఒకరు మృత్యువాత పడ్డారు. గత నెల మొదటి వారం రోజుల్లోనే ఏకంగా 67 కేసులు నమోదయ్యాయి. కోటబొమ్మాళి కెజిబివి స్కూల్‌కు చెందిన 20 మంది విద్యార్థినులు జూలై ఏడో తేదీన వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. జూన్ 27న శ్రీకాకుళం నగరంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలతో తొమ్మిది మంది విద్యార్థులు అతిసార బారిన పడడంతో వారికి శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రిలో చికిత్స అందించారు. ఆమదాలవలస మండలం వెదుళ్లవలసకు చెందిన టిడిపి నాయకుడు లక్ష్మణరావు అతిసార లక్షణాలతో బాధపడుతూ శ్రీకాకుళంలోని ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈనెల ఏడో తేదీన మృతి చెందారు.

## సోలార్ విద్యుత్‌తో శాశ్వత పరిష్కారం

- 'పిఎం సూర్య ఘర్'ను వినియోగించుకోవాలి
- ఇపిడిసిఎల్ ఎస్‌ఇ నాగిరెడ్డి కృష్ణమూర్తి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సోలార్ విద్యుత్‌తో అంతరాయం లేకుండా నిరంతరం పొందవచ్చని ఎపి ఇపిడిసిఎల్ ఎస్‌ఇ నాగిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు. నగరంలోని ఇపిడిసిఎల్ సర్కిల్ కార్యాలయంలోని తన ఛాంబరులో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్‌లో గూగుల్ ప్లేస్టోర్, ఆపిల్ ప్లే స్టోర్ నుంచి పిఎం సూర్య ఘర్ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఈ యాప్ ద్వారా పిఎం సూర్య ఘర్ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. యాప్ డౌన్‌లోడ్ అనంతరం రాష్ట్రం, జిల్లా, విద్యుత్ సరఫరా సంస్థ పేరు, 15 అంకెల విద్యుత్ బిల్లు సర్వీసు నంబరు (గృహ వినియోగదారులు), విద్యుత్ బిల్లుకు అనుసంధానమైన మొబైల్ నంబరు, ఇ-మెయిల్ పొందుపరిచి రిజిస్టర్ కావాలన్నారు. యాప్ రిజిస్ట్రేషన్ అనంతరం మొబైల్ నంబరుతో లాగిన్ కావాలని తెలిపారు. సోలార్ దరఖాస్తుదారుడు ప్రస్తుత గృహ వినియోగ కాంటాక్ట్స్ లోడ్, అంతకన్నా తక్కువ మాత్రమే వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే సోలార్ విద్యుత్‌ను వినియోగదారులు తమ అవసరాలకు వాడుకుని మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపించుకోవచ్చన్నారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 147 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 37 మందికి ఇప్పటికే సోలారు యూనిట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం ఉన్నా టోల్ ఫ్రీ నంబరు 1912ను సంప్రదించాలని సూచించారు. అనంతరం సూర్యఘర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు జి.సురేష్ కుమార్, ఎస్.బయ్యన్నాయుడు, సూర్య ఘర్ జిల్లా నోడల్ అధికారి బి.పెద్దినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఇ కృష్ణమూర్తి తదితరులు

## వైసిపి హయాంలోనే బిసిలపై దాడులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వైసిపి ప్రభుత్వ హయాంలోనే బిసిలపై దాడులు జరిగాయని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ అన్నారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల సొమ్ము డిపాజిట్ల రూపంలో తీసుకుని తిరిగి చెల్లించని కారణంగా సిఐడి చేతిలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను అధికారం చేతిలో ఉందని అడ్డగోలుగా అప్పటి మంత్రి జోగి రమేష్, అతని కుమారుడు, తమ్ముడు పేరుతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసి అమ్ముకున్నారని ఆరోపించారు. సిఐడి అధికారుల ఆదేశాలను సైతం లెక్క చేయకుండా ఆ భూముల్లో క్రయవిక్రయాలు చేశారని చెప్పారు. రూ.ఏడు కోట్ల భూములను అడ్డగోలుగా దోచుకున్న వ్యవహారంలో రమేష్ కుటుంబసభ్యులను అరెస్టు చేస్తే బిసిలపై కక్షసాధింపు అనడం హాస్యాస్పదమన్నారు. ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో నిద్రిస్తున్న అచ్చెన్నాయుడుపై అక్రమ కేసులు పెట్టి 60 రోజులకు పైగా జైల్లో పెట్టి బెయిల్ రాకుండా చేసిందెవరని ప్రశ్నించారు. బిసి నేతలు అయ్యన్నపాత్రుడు, కొల్లు రవీంద్ర, కూన రవికుమార్‌పై తప్పుడు కేసులు పెట్టినప్పుడు బిసిలు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. సమావేశంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగమణి

## నేడు జన జాగరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యాన జన జాగరణ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన చేపడుతున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, ఎం.ఆదినారాయణమూర్తి తెలిపారు. నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో కార్యక్రమ నిర్వహణపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని బాపూజీ కళామందిర్‌లో సాయంత్రం ఐదు గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, రాత్రి 12 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినోద, విజ్ఞానాత్మకంగా సాగే కార్యక్రమంలో కళాకారుల పాటలు, డాన్సులు, మిమిక్రీ వంటి విభిన్న సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. జాగృతం చేసే కార్యక్రమాల్లో కుటుంబ సమేతంగా ప్రజలు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించాలని పిలుపునిచ్చారు. జన జాగరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు నాయకులు అల్లు మహాలక్ష్మి, కె.నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


**బహిరంగ నోటీసు**
**మహారాజశ్రీ టెక్కలి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో**
**S.O.P.No: 04/2024**

Between:-
1. అన్నెపు ధనలక్ష్మి
2. అన్నెపు శ్రీధర్
3. అన్నెపు రాజ్యలక్ష్మి ...Petoitioners
And: NIL ...Respondents

పై నెంబరు S.O.P ని మొదటి వాది యొక్క భర్త మరియు రెండూ మరియు మూడవ వాదుల యొక్క తండ్రీ అయిన అన్నెపు వెంకట లక్ష్మీపతి రావు మరణించినందున వారసత్వ ధృవీకరణ పత్రాన్ని కోరుతూ మహారాజశ్రీ టెక్కలి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో వాదులు ధాఖలు చేసియున్నారు. కావున పై విషయములో ఎవరికైననూ అభ్యంతరము ఉన్న ఎడల వారు గానీ వారి తరుపున వకీలు గానీ **తేది 23.08.2024న ఉదయం 10.30 గంటలకు** కోర్టు కు హాజరు కాగలరాని, లేని యడల మీ పరోక్షమున తీర్మానించగలరని శ్రీ టెక్కలి సీనియర్ సివిల్ జడ్జ్ వారి ఆదేశానుసారం తెలియజేయడమైనది.

పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం

టెక్కలి
తేదీ:13-8-2024

పి.సి.హెచ్. అజాద్
న్యాయవాది,
టెక్కలి.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM**
**EP. 61/2023 in O.S.59/2022**

Between:- **Sevala Venkata Srinivasa Rao.** ---DHr/Plaintiff
And:- **Balivada Swaroop.** ---JDr /Defendant
To,
**Balivada Swaroop,** S/o Satya Narayana, aged about 34 years, Business and Cultivation, resident of Door No 1-63, Karanala Veedhi, Balivaeda Village, Srikakulam Rural Mandal, Srikakulam District.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరుగల అమలు పిటిషన్‌లో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 20-08-2024 న ఉదయం: గం॥10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు పిటిషన్ మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

ఇప్పిలి సీతరాజు
వాది తరపు న్యాయవాది
సెల్: 9989557694

**THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.**
**O.S.No:355/2018**

Between:-
**Chinnari Narayanamurthy** ...Plaintiff
And:-
**Jamma krishnaveni & another** ...Defendants.
To,
**D-2. Badina Durga** W/o apparao, aged 43 years,business, residing at 1-24, Maruthinagar, 1st Street, Narasannapta town, panchyat and mandal, srikakulam district.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరుగల దావాలో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 06-09-2024 న ఉదయం: గం॥10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

హెచ్. రామకృష్ణ
వాది తరపు న్యాయవాది
సెల్: 9908370082.

**IN THE HONOURBLE COURT OF THE FIRST ADITIONAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM (JMFC)**
**O.S.No. 298/2023**

Between:- **Reddy Narayanamurthy and 6 others.** ...Plaintiffs
And:- **Rayi Rajeswararao** ...Defendant

To,
**Rayi Rajeswararao,** son of late Pothanna, aged 65 years, residing at patha srikakulam, near collector Banglow, Srikakulam Minicipality, Srikakulam town and District.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరుగల దావాలో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 29-08-2024 న ఉదయం: గం॥10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

తంగి శివప్రసాద్‌రావు
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 9848247076.

**మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, శ్రీకాకుళం**
**IA.No:48/2024 in IP No:11/2022**

**Between :**
శ్రీ గులివిందల మాధవరావు ... పిటిషనర్స్
**And**
శ్రీ అగత మూడి బాలకృష్ణ మరియు 30మంది ఇతరులు ... రెస్పాండెంట్స్.
**To**
**R11:** శ్రీ కొల్లి వసంతరావు **S/o not known** వయసు52 సం॥లు అమలకుడియ గ్రామం, బ్రాహ్మణతర్ల పోస్ట్, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా.
**R12:**శ్రీమతి తగరాన నీలవేణి, భర్త లోకేశ్వరరావు వయసు 45 సం॥రాలు, అమలకుడియ గ్రామం, బ్రాహ్మణతర్ల పోస్ట్, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా.
**R18:** నిమ్మగడ్డ రవికుమార్ **S/o not known,** 37 సం॥రాలు, శ్రీకాకుళం.

**NOTICE**

పై నెంబర్లో పిటిషనర్ సదరు రెస్పాండెంట్స్ పైన సదరు కోర్టులో IP No. 11/2022 నెంబరుతో పిటిషన్ ను దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటీషన్‌లో పలుమార్లుపై వివరించిన రెస్పాండెంట్లకు కోర్టు వారి ఆర్డర్ ప్రకారము నోటీసులు అమలు చేయు నిమిత్తము ప్రాసెస్ దాఖలు చేసి ఉన్నారు. కానీ కోర్టు వారి ఎదుట హాజరు కాలేదు కావున సదరు IP No. 48/2024 పిటిషన్‌లో జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం పై వివరించిన రెస్పాండెంట్లు ముగ్గురు కూడా కోర్టు వారి ఎదుట హాజరుకావాలని తేదీ : 23.08.2024 కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు వ్యక్తులకు ఈ బహిరంగ ప్రకటన మూలంగా తెలియజేయునది ఏమనగా సదరు వ్యక్తులు 23.08.2024 న ఉ.గం 10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట ప్రత్యక్షంగా గాని,వకీలు గారు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

సంపతిరావు వాసుదేవరావు, సెల్ :9440513541
గేదెల పాల్గుణరావు, సెల్ : 9440420747
అడ్వకేట్స్, శ్రీకాకుళం.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SRIKAKULAM**
**GOP 4/2024**

Between:- **Suvvaru Hemalatha and 3 others** ...Petitioners
And":- **Nil** ...Respondent

**బహిరంగ ప్రకటన**

ఇందు మూలంగా తెలియచేయునది. శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, కేశవరావుపేట గ్రామ వాస్తవ్యులు నా క్లైంట్స్ అయిన సువ్వారు హేమలత ఆమె భర్త సువ్వారు కృష్ణ, తమ మైనర్ కుమారులు బాలసూర్య, జస్వంత్ తరపున తమకు వారసత్వ రీత్యా సంక్రమించిన ఈ క్రింది షెడ్యూల్ భూమిని, మైనర్ కుమారుల తరపున నా క్లైంట్ హేమలతకు తన భర్త ద్వారా రిజిస్టర్ సెటిల్మెంట్ డీడ్ తేదీ. 29-11-2022 ద్వారా వచ్చిన ఈ షెడ్యూల్ ఆస్తిని ఇతరులకు అమ్ముటకు గానూ, నా క్లైంట్స్ వారి కుమారులు కలిసి పై నెంబర్ గార్డియన్ OPన మహారాజశ్రీ శ్రీకాకుళం జిల్లా Judge వారి కోర్టులో సదరు ఈ ప్రకటన షెడ్యూల్ భూమిని మైనర్ కుమారుల తరపున అమ్ముటకు అనుమతి కోరుతూ petition వేసి వున్నారు. అందులకు ఎవ్వరికైనా, ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్నా పై కోర్ట్ వారి ఎదుట తేదీ. 30-08-2024న ఉదయం 10:30 నిముషములకు హాజరై ఆక్షేపణలు తెలియజేయగలరు.

**షెడ్యూల్:**
Srikakulam District, Ponduru Sub Division, Etcherla Mandalam, Jarajam revenue village account in Khata No: 1004 Zeryathi Dry land in Sy No: 38-4 an extent of Ac 0-09 cents (0.036 Hectors) within the following boundaries.
**East:** Dry land of Yethirajula Rama Rao,
**South:** Gorja,
**West:** Dry land of Suvvari Tejeswara Rao,
**North:** Dry land belongs to Nuka Sravan
• Market value is at Rs **1,00,000/-**

నూక శ్రీరామమూర్తి
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 9989616835

ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్

## క్రికెట్ టోర్నీ విజేత ఇచ్ఛాపురం

**ఇచ్ఛాపురం :** స్థానిక రాజావారిని మైదానంలో బిసిసి క్రికెట్ ఆధ్వర్యాన నిర్వహించిన అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో విజయవంతం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో ఇచ్ఛాపురం, భువనేశ్వర్ టీమ్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇచ్ఛాపురం క్రికెట్ క్లబ్ విజేతగా నిలిచింది. విజేతలకు ఎమ్మెల్యే బెందాళం అశోక్ క్రికెట్ క్లబ్ ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో క్రికెట్ క్లబ్ గౌరవాధ్యక్షులు దాసరి రాజు, జిల్లా క్రికెట్ సంఘం మెంటల్ ట్రెజరర్ అహ్మద్, జిల్లా క్రికెట్ సంఘం సభ్యులు వెర్రి, ఎం.వెంకటరమణ, వెంకటరమణ, బత్తిని నాగరాజు, క్రికెట్ క్లబ్ సభ్యులు అలీం ఖాన్ పాల్గొన్నారు.

## హోంమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాతపట్నం

పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంజిఆర్

పాతపట్నం నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి రవాణా వాడకాన్ని అరికట్టాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. ఈ మేరకు విశాఖపట్నంలోని హోమ్‌మంత్రి వంగలపూడి అనితను ఆమె స్వగృహంలో మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్‌ఎన్‌పేటలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. పాతపట్నంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే పక్క ఒడిశా రాష్ట్రంపై ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. మెళియాపుట్టి పోలీస్‌స్టేషన్‌కు సొంత వాహన సదుపాయం కల్పించాలన్నారు. పై వినతులపై హోమ్‌మంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. త్వరలో పాతపట్నం నియోజకవర్గంలో పర్యటిస్తానని చెప్పారు.

## రూ.5 కోట్లతో డిగ్రీ కళాశాల అభివృద్ధి

ప్రజాశక్తి - ఆమదాలవలస

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి రూ.ఐదు కోట్లు నిధులు మంజూరైనట్లు టిడిపి కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలైంది. 40 ఏళ్ల కిందట పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటైంది. ఇప్పటి వరకు పూర్తిస్థాయి అభివృద్ధికి నోచుకోలేదు. ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచార సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కళాశాల వసతి సమస్య విద్య రంగాల్లో సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వివరించారు. దీనిపై వారు స్పందించి సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల

# అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం

- గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్‌లకు అవమానం
- మండల సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - లావేరు

ప్రజాప్రతినిధులు అంతా కలసి వస్తే పార్టీలకతీతంగా అభివృద్ధే లక్ష్యంగా పని చేద్దామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ అధ్యక్షతన మంగళవారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో సర్పంచ్‌లకు నిధులు ఇవ్వకుండా అవమానించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో సర్పంచ్‌లకు ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఇస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధికి సర్పంచ్‌లే రథసారథులని అన్నారు. బుడుమూరు, నారాయణసాగరానికి తోటపల్లి, మడ్డువలస జలాశయలు నుంచి సాగునీరు తెచ్చి నారాయణ సాగరాన్ని మినీ రిజర్వయరుగా రెండు ఏళ్లలో తీర్చు దిద్దుతామన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి తప్ప కక్ష సాధింపులకు చోటులేదన్నారు ఈ నెల 16 నుంచి గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులకు 90 శాతం రాయితీపై డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని గోకులం ద్వారా పశువులు శాలల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

నిర్మాణానికి ప్రభుత్వం నిధులు ఇస్తుందని అన్నారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని విద్యుత్‌శాఖ ఎఇ అప్పన్నకు ఆదేశించారు. అనంతరం గుర్రాలపాళెం ఎంపిటిసి జనపాల బానోజీరావు మాట్లాడుతూ గుర్రాలపాళెం గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా గుర్తించాలని కోరారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు రొక్కం బాలకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు ముప్పుడి సురేష్, జెడ్‌పిటిసి ఎం.సీతంనాయుడు, ఎంపిడిఒ కొప్పుశెట్టి కొండలరావు, తహశీల్దార్ ఎన్ని జోగారావు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తం

### ఎఎస్‌పి ప్రేమ్‌కాజల్

మాట్లాడుతున్న ఎఎస్‌పి ప్రేమ్‌కాజల్

ప్రజాశక్తి - నరసన్నపేట

విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎఎస్‌పి ప్రేమ్ కాజల్ అన్నారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో మంగలవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డేలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి అవసరాల కోసం వాడుకోవాలని సూచించారు. లోన్ ఆప్‌లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థినులకు పోలీస్ వ్యవస్థ రక్షణ ఉంటుందని, అత్యవసర సమయాల్లో వారిని సంప్రదించాలని సూచించారు. సివిల్స్, గ్రూప్ పరీక్షలకు డిగ్రీ ప్రథమ సంవత్సరం నుంచే సిద్ధం కావాలన్నారు. అనవసర భయాలు తొలిగించుకుంటేనే విజయం సాధించగలమన్నారు. కళాశాల డైరక్టర్ సిహెచ్.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాలలో డిగ్రీ కోర్సుల్లో భాగంగా సివిల్స్ సర్వీసెస్ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌పై అవగాహన కలిగిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేలా విభిన్న కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. నరసన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలు కలిగి ఉండాలన్నారు. పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరవచ్చని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎఒ మెండ మోహన్‌దాస్, అకాడమిక్ ఇన్‌ఛార్జి ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భారతీలక్ష్మి

## ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా నైర

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వ్యవసాయ కళాశాల విద్యార్థులు ర్యాగింగ్ బూతానికి దూరంగా ఉండాలని, ర్యాగింగ్ రహిత కళాశాలగా నైర వ్యవసాయ కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని అసోసియేషన్ డీన్ డాక్టర్ భారతీలక్ష్మి పిలుపునిచ్చారు. కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై మంగళవారం అవగాహన కల్పిస్తూ... పలు సూచనలు చేశారు. శ్రీకాకుళంరూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పైడపునాయుడు పాల్గొని మాట్లాడుతూ కళాశాలలో గాని, వసతి గృహాల్లో గాని ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలని, అప్పుడు ఉన్నతికి చేరుకోగలరని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి నడిమింటి నారాయణరావు, ఎస్ఐ వాసుదేవరావు, మహిళా ఎస్ఐ బి.రేవతి పాల్గొన్నారు.

## ఐసిఐసిఐ బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నగరంలోని అరసవల్లి రోడ్డులో ఐసిఐసిఐ బ్యాంకు నూతన బ్రాంచ్‌ను జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. బ్యాంకు అధికారులు మాట్లాడుతూ ఈ శాఖలో సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, ఫిక్స్‌డ్, రికరింగ్ డిపాజిట్లు వంటి ఖాతాలతో పాటు వ్యాపార, గృహ, వ్యక్తిగ వాహన కొనుగోలుపై రుణాలు, విద్యా రుణాలు అందజేస్తామన్నారు. రెమిటెన్స్, కార్డు సర్వీసులు, ఇతర సేవలు, లాకర్ సదుపాయం అందుబాటులో ఉన్నట్టు వివరించారు. బ్రాంచ్ సేవలు సోమవారం నుంచి శుక్రవారం వరకు, నెలలో మొదటి, మూడు, అయిదు శనివారాల్లో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 3.00 గంటల వరకు పనిచేస్తుందని వివరించారు. ఈ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చిన్నారుల భవిష్యత్‌కు అంగన్వాడీ కేంద్రాలు బాసట

**కంచిలి:** చిన్నారుల భవిష్యత్‌కు అంగన్వాడీ కేంద్రాలే బాసటగా నిలవాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఐసిడిఎస్ ఆధ్వర్యాన రుతు పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. రాజకీయాలకు దూరంగా ఉండి ప్రభుత్వం అందిస్తున్న సేవలను చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. బాలికల రక్షణకు, వారి అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గురించి వివరించారు. బాలిక విద్యపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, శరీర పరిణామ క్రమంలపై బాలికలంతా సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కౌమార దశ ఎంతో కీలకమైందన్నారు. అంతకుముందు యార్డు ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం భాగంగా కిషోర్ బాలికలకు నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ శాంతిశ్రీ,

కంచిలి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

సిడిపిఒ ఇందిర, ఐసిడిఎస్ పిఒ గోవిందరాజులమ్మ, టిడిపి నాయకులు మాదిన రామారావు, బంగారు కురయ్య, బొడ్డ రాంకుమార్, మద్రిపాటి పూర్ణ పాల్గొన్నారు.

**తల్లిపాల సంరక్షణ కేంద్రం ప్రారంభం**

**సోంపేట :** పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన తల్లిపాల సంరక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యాన గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ శాంతిశ్రీ, సూపర్‌వైజర్లు, టిడిపి నాయకులు సూరాడ చంద్రమోహన్, బీన వంశి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - మందస

మండలంలోని హరిపురం సమీపం రట్టి వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పెద్దస్వర్ణపురానికి చెందిన చుక్క రామ్మూర్తి (75) రట్టి రోడ్డులోని రెస్టారెంట్‌లో పనిచేస్తున్నాడు. పని ముగించుకుని సైకిల్‌పై స్వగ్రామానికి వెళ్తున్నారు. పెద్దకేశపురానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు వృద్ధుడిని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో రామ్మూర్తి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు హరిపురం పిహెచ్‌సికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం టెక్కలి జిల్లా కేంద్రాస్పత్రికి తరలిస్తుండగా... మార్గంమధ్యలో మృతి చెందారు. మృతుడి కుమార్తె కృష్ణవేణి ఫిర్యాదు మేరకు ఎస్ఐ అనిల్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## డెంగీ లక్షణాలతో పిజి విద్యార్థి మృతి

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

నీలమ్మ (ఫైల్)

మండలం నిమ్మాడ కాలనీకి చెందిన కొంచాడ నీలమ్మ (22) డెంగీ లక్షణాలతో మంగళవారం మృతి చెందింది. నీలమ్మ పిజి వరకు చదువుకుంది. విజయనగరంలో పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకుంటుంది. వికలాంగురాలు కావడంతో ఈ నెల 1న పింఛను కోసం స్వగ్రామానికి వచ్చింది. ఈ నెల 10న జ్వరం రావడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చికిత్స కోసం వెళ్లింది.వైద్యులు రక్త పరీక్షలు నిర్వహించి ప్లేట్‌లేట్స్ తక్కువగా ఉన్నాయని, వెంటనే టెక్కలి జిల్లా కేంద్రాస్పత్రికి వెళ్లాలని సూచించారు. తరువాత రోజు ఆదివారం కావడంతో నరసన్నపేటలో ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేరింది. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి డెంగీ లక్షణాలు ఉన్నాయని చెబుతూ జిల్లా కేంద్రాస్పత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. కుమార్తె మృతి చెందడంతో తల్లిదండ్రులు ఎర్రమ్మ, హరిలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

సామగ్రిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

## నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి - మెళియాపుట్టి

మండలంలోని ఎంసిపి కొత్తూరులో టెక్కలి ఎన్‌ఫోర్స్‌మెంట్, పలాస డిటిఎఫ్ సిబ్బంది సారా తయారీ స్థావరాలపై మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అలాగే 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నాటుసారా తయారీ వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో సెబీ సిఐ జి.రాజశేఖర్‌నాయుడు, పలాస డిటిఎఫ్ సిఐ పి.రామచంద్రకుమార్ పాల్గొన్నారు.

## ఎపిడిజెఎఫ్‌యు జిల్లా అధ్యక్షునిగా కృష్ణతేజ

కృష్ణతేజ

**ఇచ్ఛాపురం :** ఎపి డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా ఇచ్ఛాపురానికి చెందిన బిగ్ టీవీ రిపోర్టర్ పిలక కృష్ణతేజ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు విజయవాడలోని ఎపిడిజెఎఫ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యరమల కిషోర్‌రెడ్డి మంగళవారం ప్రకటించారు. కృష్ణతేజ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, జర్నలిస్టు పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో ఫీజు రాయితీ, ప్రభుత్వ పథకాలు అందించాలని ప్రభుత్వానికి కోరారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏ యూనియన్‌తోనైనా కలిసి పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ మురళీమోహన్

## రెవెన్యూ సదస్సులకు సిద్ధం

ప్రజాశక్తి - కవిటి

త్వరలో ప్రారంభం కానున్న రెవెన్యూ సదస్సులకు అధికారులు సిద్ధంగా ఉండాలని తహశీల్దార్ మురళీమోహన్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఒలు, విఎస్‌ఎస్, రెవెన్యూ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది పూర్తిస్థాయి సమాచారంతో సదస్సులకు రావాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఎటువంటి అవాంతరాలు లేకుండా సదస్సులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిటి రామచంద్రరావు, ఆర్ఐ రమణమూర్తి పాల్గొన్నారు.

## ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - పలాస

స్థానిక 40 అడుగుల రోడ్డులో ఓ వ్యాపారి రెండు వేలు చదరపు అడుగుల స్థలాన్ని ఆక్రమించుకొని తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్నారు. దీనిపై పలాస కోర్టులో మున్సిపల్ అధికారులు, వ్యాపారి మధ్య కోర్టు వివాదం నడిచింది. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం ఆ రోడ్డు మున్సిపాలిటిదే అని కోర్టు తీర్పు నిచ్చింది. దీంతో సంబంధిత కోర్టు తీర్పు పత్రాలు మున్సిపల్ అధికారులకు మంగళవారం చేరాయి. అధికారులు యుద్ధ ప్రాతిపదికన అక్కడున్న షాపులు, ఇతర ఆక్రమణలను ప్రొక్లెయినర్‌తో తొలగించారు. ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా కాశీబుగ్గ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోట్ని దుర్గాప్రసాద్, ఎ.పెంట, ఉదయశంకర్. కొత్త సత్యం, గోళ్ల చంద్రరావు, టిపిఒ అప్పలరాజు పాల్గొన్నారు.

షాపులను తొలగిస్తున్న ప్రొక్లెయినర్

# 'ఐతమ్'కు ఎన్ఐఆర్‌ఎఫ్ ర్యాంకు

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

భారత ప్రభుత్వ ఉన్నత విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన ఏటా నిర్వహించే ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ (ఎన్ఐఆర్‌ఎఫ్) ర్యాంకు సాధించింది. ఈ మేరకు కేంద్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సోమవారరం ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలల ర్యాంకింగ్ జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల (ఐతమ్) దేశంలో 201 నుంచి 300 మధ్యలో ర్యాంకులకు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం

మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు

విలేకరులకు తెలిపారు. రాష్ట్రంలో ఈ ర్యాంకుకు 13 ఇంజినీరింగ్ కళాశాలలు ఎంపిక కాగా, ఉత్తరాంధ్రలో మూడింటిలో ఐతమ్ ఒకటి కావడం ఆనందంగా ఉందన్నారు. సమావేశంలో కళాశాల కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, కోశాధికారిటంకాల నాగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఐక్యూఎసి డీన్ డాక్టర్ సిహెచ్.రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జోహర్‌ఖాన్

## ఇంటింటా జెండా ఎగరాలి

**ఇచ్ఛాపురం:** స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రతి ఇంటిపైనా జాతీయ జెండా ఎగుర వేయాలని జ్ఞాన భారతి విద్యా సంస్థలు కార్యదర్శి జోహర్‌ఖాన్ పిలుపు ఇచ్చారు. జ్ఞాన భారతి సీనియర్ సెకండరీ స్కూల్ మైదానంలో విద్యార్థులతో కలిసి మంగళవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. జాతీయ గీతం జనగణమన ఆలపించారు. కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఇందుభూషణ్‌పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ట్రాన్స్‌పోర్టు మేనేజర్ అలీం ఖాన్, పిఇటిలు కైలాష్ పండా, డి.రాము పాల్గొన్నారు.

**జాతీయ నాయకులకు నివాళి**

మండలంలోని బిర్లంగ్‌తూటూరు గ్రామ పంచాయతీలో హర్ ఘర్ తిరంలో భాగంగా జాతీయ నాయకులు విగ్రహాలకు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు మంగి లక్ష్మి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఎం.మల్లేశ్వరరావు, ఎఫ్.అలీ, తేజేశ్వరరావు, కుమార్, గేదెల చిన్నమ్మ, సంతు పాల్గొన్నారు.

## మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

**పలాస :** మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ అని, ప్రతిఒక్కరూ మొక్కలను నాటాలని గ్రీన్‌ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, నగేష్ అన్నారు. మండలంలోని కోసంగిపురం కూడలి జాతీయ రహదారి పక్కన మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ గో గ్రీన్ అంటూ పర్యావరణ హితం కోసం నగేష్ అనే వ్యక్తి చెన్నయ్ నుంచి విజయవాడ వయా పూరి వరకు ఇప్పటి వరకు 1200 కిలోమీటర్లు నడక పూర్తి చేశారని తెలిపారు. ప్రతి పది కిలోమీటర్లకు విత్తనాలను వెదజల్లుతూ పర్యావరణం కోసం అవగాహన కల్పిస్తున్నారని

అవగాహన కల్పిస్తున్న గోపాల్, నగేష్

తెలిపారు. పర్యావరణ కోసం నగేష్ వలే యువత అంతా ముందుకు వచ్చి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ సభ్యులు వాసి దిలీప్, సంతోష్, కిషోర్ పాల్గొన్నారు.

# గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

లావేరు : పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

**లావేరు :** మండల కేంద్రం లావేరు హెచ్‌సిలో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్‌లో భాగంగా 50 మంది గర్భిణులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని జెజ్జిపురం యూత్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మణిభూషణ్, సూపర్‌వైజర్ సుహాసిని, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇజ్జడ శ్రీనివాసరావు, ఎంపిటిసి తేనెల సురేష్ పాల్గొన్నారు.

**పలాస :** గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు అన్నారు. మండలంలోని బొడ్డపాడులో అంగన్వాడీ కేంద్రం వద్ద గర్భిణులకు, బాలింతలకు బాల సంజీవిని, పిల్లలకు బాలామృతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి - నౌపడ

సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు విద్యార్థులకు కోత మహాలక్ష్మి–అప్పన్న మెమోరియల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు, వయోజన విద్య రాష్ట్ర మాజీ డైరెక్టర్ మాజీ అమ్మాజీరావు, అధ్యక్షులు కోత మధు మంగళవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఏటా ట్రస్టు తరుపన విద్యార్థులను ప్రోత్సహించేందుకు మూడు విభాగాల్లో మూడు రకాల స్మారక బహుమతులు, ప్రశంసాపత్రాలు, నగదు ప్రోత్సకాలను బహుకరిస్తుంటారు. దీనిలో భాగంగా గడచిన పదో తరగతి పరీక్షల్లో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులు అప్పిని కీర్తనకు రూ.7 వేలు, అలజంగి షణ్ముఖప్రియకు రూ.5 వేలు, రిక్కా.డింపుల్‌కు రూ.4 వేలు, కోత అప్పోజి సన్యాసమ్మ స్మార్ట్ అవార్డుల పేరిట అందజేశారు. బాలికల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన కె.సాత్విక, ఎల్.భువనకృతి, ఐ.పావనిలకు రూ.3 వేలు, లమ్మత నారాయణమ్మ చిన్నయ్య స్మాల్ అవార్డు పేరిట ప్రశంసాపత్రాలను అందజేశారు. అలాగే ఇంగ్లీష్, గ్రూపు సబ్జెక్టుల్లో అధిక మార్కులు పొందిన కె.సృజనకు రూ.4 వేలు, పి.శ్యామలకు రూ.3 వేలు, బి.గాయత్రికి రూ.3 వేలు, కోత అబ్బాయి సావిత్రమ్మ స్మారక అవార్డు పేరిట ప్రశంసాపత్రాలను అందజేశారు. వీటితోపాటు అస్సాం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోత రవి ట్రిబుల్ ఐటికి ఎంపికైన కీర్తన, షణ్ముఖప్రియా, సాత్విక,

బహుమతులను అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

భూమికలకు ఒక్కొక్కరికీ రూ.5 వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డితాంద్ర, కోటపాడు, దండు గోపాలపురం సర్పంచ్‌లు కె.ఇందిరమ్మ, ఎ.అశోక్‌చక్రవర్తి, ఎ.తిరుపతిరావు, నాయకులు కె.సతీష్, ఎ.వసంతరావు, పి.రామకృష్ణ, హన్నురావు, హెచ్‌ఎం కె.చైతన్య, ఎస్‌ఎంసి చైర్మన్ భారతి పాల్గొన్నారు.

## న్యాయసేవలపై విద్యార్థులకు అవగాహన

పరిశీలిస్తున్న జడ్జి జ్యోత్స్న

ప్రజాశక్తి - పొందూరు

స్నేహపూర్వకమైన న్యాయసేవలు, వాటి రక్షణపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాలు మేరకు కెజిబివిని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని తరగతి, వసతి గదులను పరిశీలించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కె.అశోక్‌కుమార్, రాము, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**అర్హులకు వితంతు పింఛన్లు**

అర్హులైన వితంతు మహిళలకు వితంతు పింఛనును అందజేయాలని జడ్జి అన్నారు. స్థానిక జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణంలో వితంతు పింఛనుపై కార్యదర్శిలతో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వితంతు ఫించన్‌ను పొందేందుకు గల అర్హతలు, దరఖాస్తు చేసుకునే విధానం, సమర్పించాల్సిన పత్రాల గురించి తెలియజేశారు. సమావేశంలో న్యాయవాదులు మంజుల, కూన అశోక్‌కుమార్, రాము పాల్గొన్నారు.

## ఎంపిడిఒ రత్నం బదిలీ

**సరుబుజ్జిలి :** మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎం.రత్నం మంగళవారం విజయనగరం జిల్లాకు బదిలీ అయ్యారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల బదిలీల్లో భాగంగా విజయనగరం జిల్లా నుంచి ఇక్కడికి వచ్చి బాధ్యతలు చేపట్టారు. దీంతో మండల పరిషత్ ఎఒ బి.ఎస్.వి.ప్రసాద్‌కు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ బాధ్యతలను జిల్లా అధికారులు అప్పగించారు. బదిలీపై వెళ్తున్న ఎంపిడిఒను మండల పరిషత్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు సన్మానించారు. కార్యక్రమంలో మండల కో–ఆర్డినేటర్ నందివాడ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు శ్రీనివాసరావు

## సామాజిక స్పృహ అవసరం

**నందిగాం :** విద్యార్థులు విద్యతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని మానసిక వైద్యులు కె.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులకు సామాజిక స్పృహ, వ్యక్తిగత నైపుణ్యం విలువలతో కూడిన విద్య ఉందేందుకు తమకు తామే తీర్చిదిద్దుకోవాలన్నారు. దానికి ఉపాధ్యాయుల సహకారం ఎంతైనా అవసరమని, దానిని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారిని సుకన్య, సిహెచ్‌ఒ ధాతారాం, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వాణి, హెల్త్ అసిస్టెంట్ పాల్గుణరావు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

విద్యార్థులు సీజనల్‌గా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రభుతాస్పత్రి సూపరింటెండెంట్ పొన్నాడ గణేష్ అన్నారు. స్థానిక వంశధార జూనియర్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు సిబ్బందితో కలిసి మంగళవారం రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కాలంలో వైరల్, డెంగీ జ్వరాలు ఎక్కువవుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఉచిత రక్త పరీక్షలు విద్యార్థులకు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్యశాల ల్యాబ్ టెక్నీషియన్ జె.వివేకానంద ప్రతి విద్యార్థికీ రక్త

రక్తనమూనాలను సేకరిస్తున్న వైద్య సిబ్బంది

పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వంశధార జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.వి.రమణమూర్తి, అధ్యాపకులు కె.శ్రీనివాసరావు, డి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన

పొందూరు : అవగాహన కల్పిస్తున్న విజయలక్ష్మి

ప్రజాశక్తి - పొందూరు

స్థానిక సిస్టం కళాశాలలో హెచ్‌ఐవిపై అవగాహనా సదస్సు నిర్వహించారు. హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్‌ఐవి ఎయిడ్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులపై వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలి వంటి అనేక విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మొదలవలస మోహనరావు, ప్రిన్సిపాల్ రమణ, ఎల్.టి.విజయలక్ష్మి, సూపర్‌వైజర్ ప్రసాద్, ఆదినారాయణ, అనురాధ పాల్గొన్నారు.

**పలాస :** ఎయిడ్స్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన చేసుకోవాలని వైసిబిటియు టక్కర్ ప్రాజెక్టు మేనేజర్ ఎం.మాధవరావు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం టోల్ గేట్ వద్ద ఎయిడ్స్‌పై మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. అనంతరం 48 హెచ్‌ఐవి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి సెప్టెంబరు 12 వరకు జాతీయ రహదారి, జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ శాఖల్లో ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎం.హాషన్ నుల్లా, టోల్ గేట్ అధికారులు పాల్గొన్నారు.

## త్యాగధనుల కీర్తి మరువలేనిది

**ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్**

స్వాతంత్ర్యోద్యమంలో ఎంతో మంది త్యాగధనులు ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని, అటువంటి త్యాగధనుల కీర్తిని ప్రతిఒక్కరూ ఎవవితరాలకు తెలియజెప్పాలని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రాజీనల్ మేనేజరు అబ్దుల్ అసిబ్ అన్నారు. నగరంలోని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్‌లో చీఫ్ మేనేజర్ ఎ.ప్రసాద్ అధ్యక్షతన ఆనాటి ఉద్యమ చరిత్రను తెలియ జెప్పే ఫొటో ఎగ్జిబిషన్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారుల్లో, ఉద్యోగుల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపేందుకు శాఖ ఉద్యోగులు చేపట్టిన ఈ ప్రదర్శన ప్రశంసనీయమన్నారు. బ్యాంకు ఖాతాదారులు, ఉద్యోగులు ఆగస్టు 15న తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ఐకమత్యాన్ని చాటి చెప్పాలన్నారు. ఈ ఫొటో ఎగ్జిబిషన్ ఈ నెల 14 వరకు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులు పాల్గొన్నారు. అనంతరం 80 ఏళ్లుగా పనిచేసిన పిహెచ్‌కె దాస్, మాజీ సైనికుడు టి.అప్పన్నలను ఘనంగా సన్మానించారు.

## రక్తదానంతో ప్రాణదానం

**ప్రజాశక్తి- కవిటి**

రక్తదానం చేస్తున్న యువకుడు

మనం చేసే రక్తదానం మరి కొంతమందికి ప్రాణదానం చేస్తుందని టిడిపి నాయకుడు బార్ల చినబాబు అన్నారు. మండలంలోని బల్లిపుట్టుగకు చెందిన మార్పు వంశీకృష్ణ జయంతి సందర్భంగా జెమ్స్ ఆధ్వర్యాన మంగళవారం గ్రామంలో రక్తదాన, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు. సుమారు 30 యూనిట్ల రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాశీ సాహు, బార్ల ప్రదీప్, మున్న, విశ్వ, సిసింద్రి, మహేష్, రాము, రమేష్ పాల్గొన్నారు.

## ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

**ప్రజాశక్తి- ఆమదాలవలస**

రైతులందరూ తమ పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు అన్నారు. మండలంలోని సైలాడ, టి.జొన్నవలస సచివాలయాల పరిధిలోని పంట పొలాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. రైతులు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు, రాయితీలు పొందాలన్నా ఈ-క్రాప్ నమోదు తప్పనిసరని పేర్కొన్నారు. ఈ-క్రాప్ నమోదు లేకుంటే పంట విక్రయాలు జరగవని, అందుకే ప్రతి రైతూ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అగ్రికల్చరల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గ్రంథాలయం పరిశీలన

**లావేరు :** జిల్లాలోని శాఖాగ్రంథాలయాల్లో ధరావత్తుదారులను అధికంగా చేర్పించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు అన్నారు. ఈ మేరకు లావేరు శాఖాగ్రంథాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. పాఠకులను డిపాజిట్ దారులను పెంచుతూ గ్రంథాలయ సెస్ వసూలుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. గ్రంథాలయానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి గ్రంథాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయనతో పాటు గ్రేడ్ వన్ గ్రంథాలయాధికారి శంకరరావు, మురపాక శ్రీనివాసరావు, వీరభద్రుడు ఉన్నారు.

## ధ్రువపత్రాల పంపిణీ

**పాతపట్నం :** కెఆర్‌పి స్వచ్ఛంద సేవా సంస్థలో వెయ్యి మంది మహిళలకు అల్లికలు, టైలరింగ్, మగ్గం వర్క్స్, ఎంబ్రాయిడరింగ్ వర్క్స్, వివిధ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చారు. వీరికి స్థానిక ఎస్‌ఆర్‌కె కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ధ్రువపత్రాలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ కె.రమణ, టిడిపి మండల అధ్యక్షులు పైల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దృష్టికి పంచాయతీల సమస్యలు

మంత్రికి వివరిస్తున్న సర్పంచ్ ఉమామహేశ్వరరావు

**ప్రజాశక్తి- పాతపట్నం**

మండలంలోని పెద్దలక్ష్మీపురం పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ అన్నెపు ఉమామహేశ్వరరావు కోరారు. కోటబొమ్మాళి మండలం నిమ్మాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును మంగళవారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీలో రోడ్లు, డ్రెయినేజీలు, వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. పంచాయతీ నిధులు విడుదల చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

**కోటబొమ్మాళి :** మండలంలోని హరిశ్చంద్రపురం పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని టిడిపి నియోజకవర్గ తెలుగు యువత మహిళా అధ్యక్షులు పూజారి శైలజ, సత్యనారాయణ కోరారు. ఈ మేరకు నిమ్మాడలోని మంత్రి అచ్చెన్నాయుడును కలిసి విన్నవించారు.

## బంతి సాగుపై దృష్టి

**ప్రజాశక్తి- ఆమదాలవలస**

మాట్లాడుతున్న హరికుమార్

మహిళా రైతులకు బంతి తోటల సాగు భలే బాగుంటుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వి.హరికుమార్ అన్నారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎపిఎం పూడి కూర్మారావు ఆధ్వర్యాన రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయంలో చిరుధాన్యాలను పండించడంతోపాటు పుట్టగొడుగుల పెంపకం, తేనె తయారీ, ఉద్యాన పంటలు లాభదాయకంగా ఉంటాయని తెలిపారు. బంతి, చామంతి తదితర మొక్కల మొక్కల పెంపకం ద్వారా ఆదాయం బాగుంటుందని సూచించారు. కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రతినిధులు అనూరాధ, మాలతి, రేణుక, బ్యాంకు ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, సిసి రామప్పడు పాల్గొన్నారు.

# వరుసక్రమంతో దోమపోటు నియంత్రణ

వరి చిగుళ్లను తుంచుతున్న కూలీలు

**ప్రజాశక్తి- కొత్తూరు**

మండలం కేంద్రంలో ఎంటి సూర్యనారాయణ అధ్యక్షతన కె.ఫాల్గుణరావు అనే రైతు పొలంలో మంగళవారం పొలంబడి నిర్వహించారు. ఈ మేరకు ఎకరా విస్తర్ణంలో వరుస క్రమంలో నాటులు వేశారు. ముందుగా వరి చిగుళ్ల తుంచి బీజామృతంతో నారు శుద్ధి చేసి వరుస క్రమంలో ఉబాలు వేయించారు. వరుస క్రమంలో నాటులు వేసుకోవడం కలిగే ఉపయోగాలు తెలుసుకొని రెండేళ్ల నుంచి వరుస క్రమం నాటులు వేస్తున్నట్లు రైతు తన అనుభవాలు వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల తక్కువ విత్తనాలు పడుతుందన్నారు. ఎకరాకు 15 కేజీల విత్తనం సరిపోతుందన్నారు. అలాగే దోమపోటు నియంత్రించవచ్చునని అన్నారు. సూర్య కిరణాలు నేరుగా దుబ్బులకు బాగా తగిలి పిలకలు కూడా పెరుగుతాయని తెలిపారు. అలానే కషాయలు పిచికారీ చేయడానికి సులభంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వసంత దివాకర్, యూనిట్ ఇన్‌ఛార్జి చిన్నమ్మి, రవి, భూదేవి, రమణమ్మ, మాధవి, ముఖలింగం పాల్గొన్నారు.

**ఎచ్చెర్ల :** మండలంలోని ధర్మవరం యూనిట్ ఆధ్వర్యాన లావేటిపాలెంలో నారాయణమ్మ పొలంలో వరుస క్రమంలో నాటు వేయించారు. యూనిట్ ఇన్‌ఛార్జి నాగమణి మాట్లాడుతూ లైన్ షోయింగ్ పద్ధతిలో వరినాట్లు వేసుకుంటే పంటకు గాలి, వెలుతురు బాగా తగిలి అధిక సంఖ్యలో పిలకలు వస్తాయని అన్నారు.

## ఉపకార వేతనాలు అందజేత

**ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్**

పాఠశాల సంసిద్ధత, బాలవికాస్ కార్యక్రమంలో భాగంగా బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యాన స్కాలర్ షిప్పులను మంగళవారం అందజేశారు. శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల పరిధిలోని 63 ఉన్నత పాఠశాలలు, 10 జూనియర్ కళాశాలల్లో 2023-24లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాల ఆడిటోరియంలో జిల్లా వృత్తి విద్యాధికారి ఎస్.తవిటి నాయుడు, డిఇఒ తిరుమలచైతన్య మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో వైసిబి డైరెక్టర్ ప్రసాదరావు, ఉప విద్యాశాఖాధికారి విజయకుమారి, మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కృష్ణవేణి పాల్గొన్నారు.

## కేసుల పరిష్కారానికి కృషి

**ప్రజాశక్తి- కోటబొమ్మాళి**

సెప్టెంబరు 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో రాజీకి దగ్గరగా క్రిమినల్, సివిల్, భార్యాభర్తలు, వరకట్న నిషేధ కేసులు లాంటివి పరిష్కరించాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు బి.ఆర్.ఎం. ప్రసన్నలత అన్నారు. ఈ మేరకు న్యాయవాదులు, పోలీసు సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ బి.నారాయణరావు, కార్యదర్శి తిరుమలరావు, న్యాయవాదులు, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## షార్ట్ ఫిల్మ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి- పాతపట్నం**

ధ్రువపత్రాన్ని అందుకుంటున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర జీవవైవిధ్య మండలి, పాఠశాల విద్య 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 'జీవవైవిధ్య పరిరక్షణలో యువత పాత్ర' అనే అంశంపై ఇటీవల లఘు చిత్ర పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఆదర్శ పాఠశాల వృక్షశాస్త్ర ఉపాధ్యాయుడు అప్పలరాజు ఆధ్వర్యాన పదో తరగతి విద్యార్థులు కె.కళ్యాణి, టి.రాధిక నటించారు. లఘు చిత్రం జిల్లాస్థాయి ప్రదర్శనలో ద్వితీయ స్థానం గెలుపొందింది. విజేతలకు ఉప విద్యాశాఖాధికారి విజయకుమారి బహుమతిని ప్రదానం చేశారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ రత్నకుమారి, వైస్ ప్రిన్సిపల్ ప్రసాదరావులు, ఉపాధ్యాయులు అభినందించారు.

చిన్నారులతో ఎమ్మెల్యే శంకర్

## స్వచ్ఛంద సంస్థల సేవలు వెలకట్టలేనివి

**ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్**

స్వచ్ఛంద సంస్థల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులోని ఆనందమయి ఫంక్షన్ హాల్‌లో యునైటెడ్ ఎన్‌జిఒ ఆధ్వర్యాన తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు మంగళవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరితో కలిసి ఆటలాడుకునే వయసులో దీర్ఘకాలిక వ్యాధికి గురై చిన్నారులను చూస్తే ఎంతో బాధకలుగుతుందన్నారు. ఇలాంటి పిల్లలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన యునైటెడ్ ఎన్‌జిఒకు అభినందనలు తెలిపారు. సమాజాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు నిరంతరం పనిచేస్తూ తిరుగులేని శక్తిగా ఆవిర్భవిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడ పాల్గొన్నారు.

మొక్కలను నాటుతున్న ప్రిన్సిపాల్ నాగేంద్ర

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ప్రజాశక్తి- సరుబుజ్జిలి**

నిషారహిత భారతదేశం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.నాగేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు తెలిసీ తెలియని వయసులో చెడు వ్యసనాలకు లోనవుతున్నారని, సిగరెట్‌తో ప్రారంభించి, తర్వాత ఆల్కహాల్ ఆ తర్వాత డ్రగ్స్‌కూ అలవాటు పడుతున్నారని అన్నారు. యువత చెడు మార్గంలో నడవకుండా చక్కగా చదువుకొని ప్రయోజకులు కావాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం అధికారి రమేష్ సాహు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, నిరోధించడానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆకెళ్ల రామారావు, శ్రీనివాసరావు, విజయ, వినోద్‌రాజు, గౌతమీవీణ, సంగీత, విజయ్ పాల్గొన్నారు.

రేంజర్‌తో మాట్లాడుతున్న దుర్గారావు

## మొక్కలు అందించాలి

**ప్రజాశక్తి- పలాస**

పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బతినకుండా ఉండాలంటే ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, ప్రతి ఇంటి ముందూ ఒక మొక్క నాటితే మనం ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించిన వాళ్ళవుతామని జనసేన దుర్గారావు అన్నారు. కాశీబుగ్గ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఫారెస్టు రేంజర్ మురళీకృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో మెండు, రట్టి, బెండికొండ, సూదికొండ, బాలిగాం, మాలతిమట్ట, తర్లాకోట, నరసింగపురం, కిడిసింగి తదితర ప్రాంతాల్లో రిజర్వ్ ఫారెస్ట్ విస్తరించి ఉన్నాయని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యాన చేపట్టబోయే మొక్కలు నాటే కార్యక్రమానికి నర్సరీ నుంచి మొక్కలు ఇవ్వాలని కోరారు. ఉద్దాన ప్రాంతంలో ప్రజలపై జరుగుతున్న ఎలుగు దాడులనూ అరికట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. సమావేశంలో దువ్వాడ వంశీకృష్ణ చౌదరి, ధర్మారావు పాల్గొన్నారు.